www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శనివారం, 3 ఆగస్టు 2024 పేజీలు : 4

## ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం-పచ్చదనం

- పారిశుద్ధ్య నిర్వహణ, గ్రీనరీ పెంపు లక్ష్యాలుగా స్వచ్ఛదనం-పచ్చదనం
- స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమ నిర్వహణపై సంబంధిత బృందాలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష



వివరాలు 2లో

# స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...



2లో..

**ప్రత్యేక కార్యాచరణ తో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అందుకు అవసరమైన యాక్షన్ ప్లాన్‌ను** అధికారులు రూపొందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.

మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్

మహబూబాబాద్ జిల్లా ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో,ఎం.డేవిడ్, డిఎఫ్ఓ బత్తుల విశాల్, సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో ఆగస్టు 5 వ తేదీ నుండి 9 వరకు నిర్వహించే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం యాక్షన్ ప్లాన్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆగస్టు 5 వ తేదీ నుండి 9 వరకు నిర్వహించే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం జిల్లాలో విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు, స్పెషల్ అధికారులు ,సిబ్బంది ప్రత్యేక కార్యాచరణతో పనులు చేపట్టాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో,పట్టణంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ఈ ఐదు రోజులలో ఎక్కడెక్కడ ఏ పనులు చేపడుతారో, ఆ పనుల యొక్క యాక్షన్ ప్లాన్ ను, రోజు వారీగా చేసే పనుల యొక్క డాక్యుమెంటేషన్ నివేదికలను రోజు వారీగా పంపాలని అన్నారు. వైద్య, విద్యా,సంక్షేమ, పంచాయతీ, ఆర్అండ్బి, వివిధ శాఖల మండల, గ్రామ స్థాయి అధికారులు, పాఠశాల కమిటీలను, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక బృందాల ప్రమేయం తో తమ కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. అర్బన్ ఏరియాలలో మునిసిపల్ కమిషనర్లు శానిటేషన్ పై బిల్ కలెక్టర్లు, సూపర్ వైజర్స్, స్పెషల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులను కలుపుకొని ఈ ఐదు రోజుల కార్యక్రమంపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలన్నారు. కార్యక్రమం మొదలు అయ్యే రోజున గ్రామ, పట్టణాల్లో కార్యక్రమంపై అవగాహన ర్యాలీలు నిర్వహించాలని అన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో నేరాలకు పాల్పడిన వారికీ జైలు శిక్ష తప్పదు

- గత 7 నెలల కాలంలో కన్విక్షన్ శాతం పెరిగింది
- నలుగురు నిందితులకు జీవితకాలం శిక్ష పడింది
- పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్



**జ్యోతి నగర్ పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ మరియు రామగుండము పోలీస్ స్టేషన్ లలో నమోదైన 03 కేసులలో 04 గురు నిందితులని గౌరవ కోర్ట్ ముందు ఆధారల,సాక్షాలతో హాజరుపరచగా గౌరవ కోర్ట్ నిందితులకు జీవితకాల శిక్ష మరియు పదిహేను వందల రూపాయల జరిమానా కూడా విధించడం జరిగింది అని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం,శ్రీనివాస్ ఐపిఎస్.,

మిగతా2 లో..

## రాంపురం పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి

- మానుకోట జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి
- మహిళలకు నెలకు రు. 2500 ఇవ్వాలి
- మానుకోట, డోర్నకల్, మరిపెడ మున్సిపాలిటీల అభివృద్ధికై రు. 200 కోట్లు విడుదల చేయాలి
- మహబూబాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికై సిపిఐ భారీ ప్రదర్శన, కలెక్టరేట్ ముందు ధర్నా
- తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ రావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాగితాలకే అభివృద్ధి పరిమితం అయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నైనా అభివృద్ధి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. భారత కమ్యూనిస్టు

మిగతా2 లో..



## వంతెనలో అడ్డుపడిన చెత్తను తొలగించాలి

- అధిక వరుదలతో బ్రిడ్జ్‌లో పేరుకుపోయిన చెత్త చేదారం
- బ్రిడ్జి ఇరువైపులా ఉధృతంగా ప్రవహిస్తున్న వరద
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు
- నిర్లక్ష్యం వహిస్తే బ్రిడ్జి కూలే ప్రమాదం ఉంది
- మిర్యాల పెంట ఎంపీటీసీ సనప సోమేష్





**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** పెద్దవాగు వంతెనలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని సొసైటీ డైరెక్టర్ తేల్లం బిక్షం ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో తో ఎంపీటీసీ సనప సోమేష్ మాట్లాడుతూ, బయ్యారం మండలం కేంద్రంలో మారుమూల ఏజెన్సీ ప్రాంతాలైన కంబాలపల్లి, శుద్ధరేవు, కోయగూడెం, మిర్యాల పంట, పంది పంపుల గ్రామల్లో గత కొద్ది రోజులుగా

మిగతా2 లో..

# ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం-పచ్చదనం

**పెద్దపల్లి , ప్రతినిధి ఆగస్టు -02 అక్షరం న్యూస్:** మన జిల్లాలో స్వచ్చదనం - పచ్చదనం కార్యక్రమాన్ని పక్కా కార్యాచరణతో నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వచ్చదనం-పచ్చదనం కార్యక్రమం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్చదనం - పచ్చదనం కార్యక్రమం క్రింద గ్రామాలు, పట్టణాలలో చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు, షెడ్యూల్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి మన గ్రామాలను, పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం స్వచ్చదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుంచి 9 వరకు నిర్వహిస్తుందని అన్నారు. స్వచ్చదనం -పచ్చదనం క్రింద గ్రామాలలో పారిశుధ్య , త్రాగు నీటి సరఫరా, త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు పక్కాగా అమలు చేయాలని అన్నారు. జిల్లాలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో నియంత్రించాలని, కొంతమంది పంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బంది ప్లాస్టిక్ నియంత్రణలో కృషి చేశారని, స్వచ్చదనం - పచ్చదనం కార్యక్రమం ద్వారా పూర్తి స్థాయిలో సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని, గ్రామాలకు , పట్టణాలకు వచ్చే దారుల వెంబడి ప్లాస్టిక్ చెత్త కనిపించవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో ఉన్న మల్టీ పర్పస్ వర్కర్లను వినియోగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. మన గ్రామాలలో ఉన్న సెగ్రిగేషన్ షెడ్ , డంపింగ్ యార్డ్ లను వినియోగంలోకి తీసుకొని రావాలని కలెక్టర్ పంచాయ తీ కార్యదర్శులకు సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు , మార్కెట్ మొదలగు పబ్లిక్ ప్లేసెస్ శుభ్రం చేయాలని , పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కూలిపోయే స్థితిలో ఉన్న ప్రభుత్వ భవనాలను స్వచ్చదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా తొలగించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ స్వచ్చదనం - పచ్చదనం లో నిర్దేశించిన కార్యక్రమాలను అమలు చేయాలని, అవసరమైన చోట శ్రమదానం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో నిర్వహించే శ్రమదానం కార్యక్రమానికి కనీసం 50 మంది పాల్గొనేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని గ్రామాలలో ఉన్న రోడ్ల గుంతలను పూడ్చి వేయాలని, అవసరమైన రోడ్ల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని, దీని పై ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లచే జిల్లాలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. దోమల నియంత్రణ కోసం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలని, అదేవిధంగా మురికి కాలువలో, అధికంగా ఉన్న ప్రాంతాలలో దోమలు రాకుండా ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా నాటే మొక్కలు తప్పనిసరిగా ఎత్తైనవి ఉండాలని, చాలా చోట్ల ఎత్తు తక్కువ ఉన్న మొక్కలు గమనించడం జరిగిందని, సంబంధిత అధికారులు వెంటనే ఆ మొక్కలు రిప్లేస్ చేయాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి మంథని రోడ్డు పక్కన ఏ రాఘవపూర్ దాటిన తర్వాత మొక్కలను పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. త్రాగు నీటి సరఫరా నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలని అన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ గురుకుల విద్యాసంస్థలు, సంక్షేమ హాస్టల్ లో పారిశుధ్యం మరింత మెరుగ్గా అమలు చేయాలని, వీటిని మండల ప్రత్యేక అధికారులు తనిఖీ చేసి అక్కడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. స్వచ్చదనం - పచ్చదనం కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించేందుకు అవసరమైన మానవ వనరులు ఇతర సామాగ్రిని సమకూర్చుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కే రవీందర్, మున్సిపల్ కమిషనర్ లు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం జిల్లాలోని పలు మండలాల తహశీల్దార్, ఎం. పిడిఓ లతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆగస్టు 5న జిల్లాలోని అన్ని గ్రామాలలో, ప్రతి పట్టణ వార్డులో స్వచ్చదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని, ఆగస్టు 6న త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, ఆగస్టు 7న మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, ఆగస్టు 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, ఆగస్టు 9న డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి పనులపై నిర్దిష్ట కార్యాచరణ చేపట్టి, అన్ని యాక్టివిటీ పనులను క్షేత్ర స్థాయిలో జరిగేలా సన్నాహక చర్యలు తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ప్రతి ఒక శాఖ ఇతర శాఖల సమన్వయంతో పండుగ వాతావరణంలో ప్రజారోగ్య కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో కార్యక్రమాల రోజువారీ డాక్యుమెంటేషన్ వివరాలను సిద్ధం చేసుకొని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ నర్మద, సంక్షేమ అధికారి వరలక్ష్మి, ఎక్సైజ్ అధికారి కిరణ్ కుమార్, బిసి డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, సిపిఓ సుబ్బారావు, ఏడి సర్వే ల్యా%శీ%డ్స్ అధికారి నరసింహమూర్తి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, పంచాయతీ అధికారి హరిప్రసాద్, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యానవన అధికారి మరియన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, తహశీల్దార్, ఎం.పి.డి.ఓ.లు, తదితరులు పాల్గొన్నారు.

# రాంపురం పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి





(మొదటి పేజీ తరువాయి)

పార్టీ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర అభివృద్ధికై స్థానిక ఓసి క్లబ్ దగ్గర నుండి వందలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, జిల్లా సమగ్ర అభివృద్ధికై ప్రస్తుత ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో చేసింది ఏమీ లేదని కాగితాలకే అభివృద్ధి పరిమితం అయిపోయిందని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పాలనలో ఈ జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు చేసింది శూన్యమని,అందుకే ఈ జిల్లాలో ఒక్క ఎమ్మెల్యేను కూడా గెలవకుండా సిపిఐ పోరు సలిపిందన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఈ జిల్లా మంత్రి ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర అభివృద్ధికై కృషి సల్పాలన్నారు. మానుకోట జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే బయ్యారంలో వెంటనే ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు తో కలిపి మొత్తం ఎనిమిది మంది ఎంపీలను ఢిల్లీ ప్రభుత్వానికి ఇస్తే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ తేవడంలో విఫలమైనారని అన్నారు. జిల్లాలోని మానుకోట, డోర్నకల్,మరిపెడ మున్సిపాలిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 200 కోట్లు విడుదల చేయాలని అన్నారు. తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రాన్ని అభివృద్ధి చేయాలన్నారు. రాంపురం పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలన్నారు .కురవి అనంతరం ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నారు. కురవిలో హరిత హోటల్ నిర్మించాలన్నారు. మానుకోట జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారు. మానుకోట, కురవి, కేసముద్రం,నెల్లికుదురు లలో జరుగుతున్న భూ పోరాటాలకు ఇంటి పట్టాలు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలన్నారు. కొర్రీలు లేకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. డోర్నకల్ జంక్షన్ అభివృద్ధి చేయాలని, తీసివేసిన ప్యాసింజర్ రైళ్లను వెంటనే పునరుద్ధరించాలన్నారు. ఎక్స్ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీల సంఖ్య పెంచాలన్నారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు ఇంటి పట్టాలు ఇంటి నెంబర్లు జిల్లా వ్యాప్తంగా వెంటనే ఇవ్వాలన్నారు. మహిళలకు నెలకు 2500 ఇవ్వాలన్నారు, గృహజ్యోతి గృహలక్ష్మి స్కీమ్ ల కింద ఉచిత గ్యాస్ ఉచిత కరెంట్ ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. వెంటనే జిల్లా మొత్తం రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. తాళ్ల పూస పెల్లి, ముడుపుగల్ అయోధ్యలో పోడు రైతులకు పట్టాలి ఇవ్వాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోడు రైతులకు దాడులు ఆపి పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా అభివృద్ధికి ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, మంత్రి,జిల్లా అధికారులు కృషి చేయాలని కోరారు. జిల్లా అభివృద్ధి కోసం నిత్యం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాటాలు చేస్తుందని అన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో పవన్ కి అందించడం జరిగింది. ఆందోళన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి అజయ్ సారథి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్,మామిండ్ల సాంబలక్ష్మి , కట్లోజు పాండురంగాచారి,నెల్లూరి నాగేశ్వరరావు, పోగుల శ్రీనివాస్, తండ సందీప్, శేఖర్, వెంకన్న,బైసా స్వామి, బాలకృష్ణ,తురక రమేష్, బందు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో నేరాలకు పాల్పడిన వారికీ జైలు శిక్ష తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

ఐజి ఒక ప్రకటనలో తెలిపారు.

**గత 07 నెలల కాలంలో జైలు శిక్ష మరియు జరిమానా విదించబడిన కేసుల వివరాలు..**

గోదావరిఖని 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిదిలో వరకట్న హత్య కేసు లో ప్రేమించి,కులాంతర వివాహం చేసుకొని అదనపు కట్నం కోసం వేధించి గృహిణి హత్య కు కారణమైన గోదావరిఖని హన్మన్ నగర్ కు చెందిన భర్త బిస్సా రాజు, అత్త బిస్సా దుర్గమ్మ ల కేసు విచారణ గురించి కొత్తకొండ శంకర్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ కోర్ట్ లో 28 మందిని సాక్షులను ప్రవేశపెట్టగా అదనపు జిల్లా న్యాయ స్థాన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ టీ.జ్యోతి రెడ్డి ప్రాసిక్యూషన్ తరపున తన వాదనలు వినిపించగ సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందుతులపై నేరం రుజువు కావటం తో ఇరువురుకి జీవిత ఖైదు విధిస్తూ గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి గారు తీర్పునిచ్చారు. గోదావరిఖని 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిదిలో నేరస్తుడు గుమ్మడి శ్రీకాంత్ %ం/శీ% లేట్. లక్ష్మణ్, హత్య, దొంగతనం నేరం చేసినట్లు రుజువైనందున నేరస్థునికి జీవిత ఖైదు జైలు శిక్ష మరియు రూ 1000./- జరిమానా విధించారు. రామగుండము పోలీస్ స్టేషన్ పరిది రామగుండం ముబారక్ నగర్ చెందిన వృద్ధురాలు సమ్మెట బాలమ్మ అదే కాలనీకి చెందిన నగునూరి నరేష్, సమ్మెట తిరుపతిపై పాత కక్షలను దృష్టిలో పెట్టుకొన్న 2019 మార్చి ఒకటో తేదీన సమ్మెట తిరుపతి తల్లి బాలమ్మను గొడ్డలితో నరికి చంపివేశాడు. తిరుపతి పిర్యాదు. మేరకు అప్పటి ఎస్సై దత్తాత్రి కేసు నమోదు చేసి ఇన్స్పెక్టర్ స్వామి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణ గురించి కొత్తకొండ శంకర్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ కోర్ట్ లో 14 మందిని సాక్షులను ప్రవేశపెట్టగా అదనపు జిల్లా న్యాయ స్థాన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ టీ.జ్యోతి రెడ్డి ప్రాసిక్యూషన్ తరపున తన వాదనలు వినిపించగ సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందుతుడు నగునూరి నరేశ్ పై నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు తోపాటు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. 02 కేసులలో నలుగురు నిందితులకు 04 నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు 4600 జరిమానా విధించడం జరిగింది. 05 కేసులలో ఐదుగురు నిందితులకు 03 సంవత్సరముల కారాగారా శిక్ష మరియు 11200 రూపాయల జరిమానా కూడా విధించడం జరిగింది 01 కేసులో ఒక నిందితుడికి రెండు సంవత్సరాల కారాగార శిక్ష విధించడం జరిగింది. కేసులో 01 నిందితుడికి రెండు సంవత్సరాల లోపు కారాగారా శిక్ష మరియు 200 జరిమానా విధించడం జరిగింది.13 కేసులలో 23 మంది నిందితులకు 01 సంవత్సరం కారాగార శిక్ష మరియు తొమ్మిది వేల ఒక వంద రూపాయల జరిమానా కూడా విధించడం జరిగింది. 15 కేసులలో 23 మంది నిందితులకు సంవత్సరము లోపు కారాగార శిక్ష మరియు 3400 జరిమానా కూడా విధించడం జరిగింది. 09 కేసులలో 19 మంది నిందితులకు 29000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. లిమొత్తం 49 కేసులలో 80 మంది నిందితులకు జైలు శిక్షలు విదిస్తూ 59 వేల జరిమానా విధించడం జరిగింది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత ఆరు నెలలుగా 8208 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా గౌరవ కోర్టులో మందుబాబు లను హాజరు పరిచగా 1652 కేసులో 1652 మందికి 24,33,500 రూపాయల జరిమానా విధించడం జరిగింది అదేవిధంగా 11 మందికి జైలు శిక్ష విధించడం జరిగింది. ప్రస్తుత సాంకేతికతకు అనుగుణంగా పటిష్టంగా నూతన చట్టాలను ప్రభుత్వం రూపొందించిందని జులై 1వ తేదీ నుండి నూతన చట్టాల అమల్లోకి వచ్చినయి కావున ఎవరు కూడా నేరాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి శిక్షలకు అర్హులు కాకూడదని సత్ప్రవర్తనతో మెలగాలని సిపి కోరారు.

## వంతెనలో అడ్డుపడిన చెత్తను వెంటనే తొలగించాలి

(మొదటి పేజీ తరువాయి)

కురుస్తున్న వర్షాలకు భారీ వరదలతో ఆయా గ్రామాల చెరువులు, కుంటలు వాగులు వంకలు, ఉప్పొంగిపోతున్నాయాని, అందులో భాగమే కంబాలపల్లి నుండి సుద్ధరేవు కొయ్యగూడెం వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న పెద్ద వాగుపై నిర్మించిన వంతెనలో ఎండిపోయిన వృక్షాలు, అడవి లోతట్టు ప్రాంతాల నుండి వరదల్లో కొట్టకొచ్చిన పెద్ద మొక్కలు, చెత్త చేదారం ఎక్కడికక్కడ పేరకపోవడంతో వరద నీరు బ్రిడ్జ్ ఇరువైపులా ఉదృతంగా ప్రవహిస్తుందని, దీంతో పెద్దవాగు పై ఉన్న కాల్వర్టులో వరద నీరు ఇలాగే ఉధృతంగా ప్రవహిస్తే కృంగిపోయే అవకాశము ఎక్కువగా ఉందని తెలియజేశారు. నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులు వెంటనే పేరుకుపోయిన చెత్త చెదారాన్ని, పెద్ద పెద్ద వృక్షాలను తొలగించాలని ఎమ్మార్వో ని కోరారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆయా గ్రామాలకు పూర్తిగా రాకపోకలు బంద్ అయ్యాయని, అలాగే ఏజెన్సీలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్దు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. వారితో పాటు రైతులు స్వర్ణభాగ వెంకట రాములు, తోలం మురళి, చీమల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు అక్రమ్



**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, ఆగస్టు – 02 (అక్షరం న్యూస్):** వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు అక్రమ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన ముస్లిం పట్టణ కమిటీ ఎన్నికల్లో గెలుపొందిన మహమ్మద్ అక్రం హైదరాబాద్ లోని సీనన్న నివాసంలో మర్యాదగా పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అక్రమ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ... పెండింగ్ లో ఉన్న షాది ఖానా పనులను త్వరలో చేపట్టి నిరు పేద ముస్లిం కుటుంబాలకు అందుబాటులోకి తేనున్నట్టు తెలిపారు.ఖబరస్థాన్, ఈద్గాల కు సీసీ రోడ్డు నిర్మించేందుకు కృషి చేయనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ముస్లింలకు చేరేలా చూస్తానని హామీ ఇచ్చారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టబోతున్నామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు మొహమ్మద్ షకీల్, షేక్ ఇంతియాజ్, షేక్ ఆసిఫ్ లు ఉన్నారు.

## క్లినికల్ యాక్ట్ 2010 ప్రకారం అనుమతులు లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు?

**- భద్రాచలంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులు మరియు ల్యాబ్ లను తనిఖీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు**



**భద్రాద్రి జిల్లా/ భద్రాచలం/ ఆగస్టు.02/అక్షరం న్యూస్:** వైద్య ఆరోగ్య శాఖ అనుమతులు లేకుండా ఆసుపత్రులు స్థాపించినా, ల్యాబ్ లను ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పోగ్రాం అధికారి ఎం.హెచ్.ఎన్ డాక్టర్ పి.చైతన్య మరియు డిప్యూటీ డెమో మొహమ్మద్ ఫైజ్ మోహిఉద్దీన్ హెచ్చరించారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోకి పలు ప్రయివేటు ఆసుపత్రులు మరియు రక్త పరీక్ష కేంద్రాలు ,స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్ యాక్ట్ 2010 ప్రకారం వైద్య ఆరోగ్య శాఖ నుంచి అన్ని అనుమతులు తీసుకోవాలని, తనికిలప్పుడు చట్టప్రకారం అనుమతులు లేని యెడల అటువంటి వాటిని సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు , ఆయుష్. నేచురోపతి, సిద్ధా,ఫిజియోదేరపి , క్లినికల్ స్థాపన చట్టం కింద నమోదు చేసుకోవాలని సూచించారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్ తనిఖీని నిర్వహించి, రికార్డులను నిర్వహించాలని మరియు స్కానింగ్ చేయడానికి వెళ్లే ముందు ఫారమ్ ఎఫ్‌ను పూర్తిగా పురించి వైద్య ఆరోగ్య శాఖ అందించాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అనుమానం పెనుభూతమై.. ఆత్మహత్యకు దారి తీసే..



**హనుమకొండ/భీమదేవరపల్లి/ ఆగస్టు 02(అక్షరం న్యూస్):** భార్యపై అనుమానంతో నిండు జీవితానికి ముగింపు పలికాడో భర్త. ఇంటి నుండి బయటకు వెళితే భార్యపై అనుమానం పెంచుకున్నాడు. అదే వారి కాపురంలో చిచ్చు రేపింది. దీంతో తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు రాసాగాయి. మనస్థాపానికి లోనైనా భర్త ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మల్లారం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన దండం రాజు (27) వ్యవసాయం చేస్తూ జీవించేవాడు. రాజు 8 ఏళ్ల క్రితం రవళిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు సంతానం. గత కొన్ని రోజులుగా భార్య రవళి పై అనుమానం పెంచుకున్న రాజు మద్యానికి బానిసయ్యాడు. ఇటీవల రవళి పనిమీద కొత్తకొండ గ్రామానికి వెళ్లగా, అనుమానంతో ఆమెపై చేయి చేసుకున్నాడు. దీంతో రవళి జూలై 25 న పిల్లలను తీసుకొని తన పుట్టింటికి వెళ్లిపోయింది. ఇంటికి రావాలని రాజు పలుమార్లు రవళికి ఫోన్ చేసిన పట్టించుకోకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై గురువారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లి లింగవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.

# రత్నంపేట గ్రామం నుండి జగ్గారావుపల్లి పెద్దమ్మ గుడి వరకు బిటి రోడ్డుగా మార్చాలి

**- రత్నంపేట గ్రామ ప్రజల డిమాండ్.**
**- గౌరవనీయులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి విజ్ఞప్తి.**




**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు – 02 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామ రోడ్లు అద్వాన స్థితిలో దాపురించాయి అనడానికి ఇది ఒక చక్కటి నిదర్శనం అని చెప్పుకోవాలి. మరి ఈరోజు చూసుకుంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి మొదలుకొని, కొత్తగా ఏర్పరచుకున్న తెలంగాణ రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలు పూర్తి కావస్తున్న కూడా, తెరాస ప్రభుత్వం పై 10 సంవత్సరాలు పరిపాలించిన కూడా ఈ రత్నంపేట గ్రామ రోడ్ల ముఖ చిత్రం మారకపోవడం చాలా బాధాకరమైన విషయం చెప్పుకోవాలి. ఎమ్మెల్యేలు మారుతున్న, ఎంపీలు మారుతున్న, స్థానిక సర్పంచులు, జెడ్పిటిసిలు మారుతున్న కూడా, ఏమాత్రం కూడా గ్రామీణ ప్రాంత రోడ్లు అభివృద్ధి నోచుకోపోవడానికి ఈ పాలకుల ద్వంద వైఖరికి నిదర్శనం అని చెప్పుకోవాలి. తెలంగాణ రాష్ట్ర ములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి, మరి మీరు చెప్పినట్టు బడ్జెట్లో వేల కోట్ల రూపాయలు గ్రామీణ ప్రాంత రోడ్లమీద అభివృద్ధికి కేటాయిస్తున్న మని అసెంబ్లీలో పెద్దపెద్ద మాటలు చెప్పడమే జరుగుతుంది , అంకిలగారీగా చూపిస్తున్నారు తప్ప క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంత రోడ్లమీద పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి కొత్త రోడ్లు నిర్మించడం అనేది ఎక్కడ కనబడడం లేదు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమూలో ఈ చొప్పదండి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే గెలిచినటువంటి మేడిపల్లి సత్యం ఈ రత్నంపేట గ్రామ రోడ్డు మీద దృష్టి పెట్టి నిధులు కేటాయించి సాధ్యమైనంత త్వరలో ఈ రోడ్డు కు నిధులు కేటాయించవలసిన బాధ్యత మీ మీద ఉంది కాబట్టి, ఈ రోడ్డును బీటీ రోడ్డు గా మార్చాలని రత్నంపేట గ్రామ ప్రజలం మీ ద్వారా డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రత్నంపేట గ్రామస్తులు గురజాల శ్రీధర్, కందారపు ప్రసాద్, కందరపు శ్రీనివాస్, కుసుంబ మధు, ర్యాగాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు స్వాగతనీయం..

**- సర్వోన్నత న్యాయస్థానం తీర్పును వెంటనే అమలు చేయాలి..**
**- వర్గీకరణపై కేసీఆర్ హయాంలోనే అసెంబ్లీ తీర్మానం..**
**- బీఆర్ఎస్ మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టం..**







**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 2 (అక్షరంన్యూస్) ఖమ్మం:** ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు ఇచ్చిన స్వాగతిస్తున్నామని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సూచించారు. నవంబర్ 29, 2014న ఎస్సీ వర్గీకరణ చేయాలని, నాడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి, ఎస్సీ వర్గీకరణ చేయాలని కేంద్రానికి పంపినట్లు నామ తెలిపారు. “అయితే ఆ తీర్మానం పైన కేంద్రం స్పందించలేదు,” అని తెలిపారు. నాడు కెసిఆర్ ప్రధానమంత్రి కి అనేక లేఖలు కూడా రాశారని నామ పేర్కొన్నారు. కాగా, 17వ లోక్ సభ లో తాను ఎంపీ గా ఉన్న సమయంలో విభజన హామీలు నెరవేర్చాలని, వెనుకబడిన కులాల జనగణన, బిసిలకు కేంద్రం తో మంత్రిత్వ శాఖ ఏర్పాటు, ఎస్సీ వర్గీకరణ, ఎస్టీ, మైనారిటీ రిజర్వేషన్స్ పెంపుదల కోసం పోరాటం చేశామన్నారు. వర్గీకరణ తో వారి జనాభా ప్రకారం చట్టబద్దమైన ప్రయోజనాలు అందేలా, వెనుక బాటుదనాన్ని దూరం చేసేందుకు దోహదపడుతుందన్నారు. అందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణ అంశం పైన పలుమార్లు లోక్ సభలో మాట్లాడాన్నరు. చాలా ఏండ్లుగా పెండింగ్ లో ఎస్సీ వర్గీకరణ గురించి సభలో చర్చించాలి అని నాడు ఉభయ సభల్లో బిఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇస్తే తిరస్కరించారన్నారు. అందుకు నిరసనగా ఉభయ సభల్లో బిఆర్ఎస్ ఎంపీలు వాకౌట్ చేయడంతో పాటు “పార్లమెంట్ లో అంబేద్కర్ విగ్రహం దగ్గర మేము నిరసన వ్యక్తం చేశామని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ఎస్సీ వర్గీకరణ పై సమాజంలో సమానత్వాన్ని తీసుకువస్తుందని, న్యాయం సాధ్యమవుతుందని ఆశిస్తున్నామని నామ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా సుప్రీం కోర్టు తీర్పు వెంటనే అమలు చేయాలని నామ డిమాండ్ చేశారు.





# రాజ్యాధికారం దక్కే వరకు విశ్రమించవద్దు

**-బీఎస్పీ నూతన జిల్లా కమిటీ నియామకం..**
**-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్...**



**భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/ఆగస్టు01/అక్షరం న్యూస్ :** రాజ్యాధికారం తోనే బహుజనుల జీవితాలలో విప్లాత్మకమైన మార్పులు వస్తాయని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు.శుక్రవారం బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు అధ్యక్షతన హెడ్ ఆఫీస్ వద్ద గల ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కార్యాలయం నందు జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం దక్కే వరకు విశ్రమించ వద్దని, ప్రతీ గ్రామానికి,ప్రతీ ఇంటికి బీఎస్పీ ని చేరువ చేద్దామని అందుకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు.కులాల కూర్పుతో గొప్ప సిద్ధాంతంతో స్థాపించిన పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని,కుల సంఘాలను పాలకులు వంచనతో కొనుగోలు చేసి బహుజనలకు రాజ్యాధికారం రాకుండా చేయడంలో విజయం సాధిస్తున్నారని పేర్కొన్నారు. నూతన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈసందర్భంగా జిల్లా పూర్తిస్థాయి కమిటీ ప్రకటించారు.జిల్లా ఉపాధ్యక్షులుగా కాంపాటి నరేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పాక వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి గద్దల రవి,జిల్లా కోశాధికారి పీక మల్లికార్జున్ రావు,జిల్లా బీవీఎఫ్ కన్వీనర్ కాల్ల రంజిత్ లను నియామకం చేశారు.ఈసమావేశంలో బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి,కొళ్ళపూడి ప్రవీణ్ కుమార్, తడికమల్ల దిలీప్,విలియం చాల్స్ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది సురేష్ బాబుకు సిపిఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు ఘననివాళి



**భద్రాద్రిజిల్లా/కొత్తగూడెం/ఆగష్టు 01/అక్షరం న్యూస్ :** పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది, ప్రముఖులు వట్టికొండ సురేష్ బాబు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే-ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు నివాళులర్పించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఏరియాలోని వట్టికొండ స్వగృహంలో మృతదేహంపై ఎర్ర జెండాను, పూలమాలను ఉంచి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ వామపక్ష ఉద్యమ సహచరుడిగా సుదీర్ఘకాలం కలిసి పనిచేశామని, వామపక్ష భావాలతో పేద, బడుగు, బలహీనవర్గాల పక్షం వహించి అనేక పోరాటాలకు సురేష్ బాబు నాయకత్వం వహించారని, న్యాయవాదిగా పేదల పక్షం వహించి వారికి న్యాయం జరిగేలా కృషి చేశారన్నారు. నేటి తరం న్యాయవాదులకు సురేష్ బాబు మార్గదర్శకుడని, ఆదర్శమని కొనియాడారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సానుభూతిని, సురేష్ బాబు మృతిపట్ల సంతాపాన్ని ప్రకటించారు. పువ్వాడ వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా నాయకు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, భాగం మాధవరావు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, నేరెళ్ల రమేష్, దాసరి శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్ తదితరులు వున్నారు.

# అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర ప్రారంభం...



**మెదక్, బ్యూరో, హత్నూర, ఆగస్టు, 02( అక్షర న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దేవులపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాలు జరుపుకున్నారు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అమరుల యాది లో గీతన్న చైతన్య యాత్ర ప్రారంభించారు. ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర ఈ యాత్ర దౌల్తాబాద్ మల్కాపూర్ వడ్డేపల్లి నాగారం షేర్ ఖాన్ పల్లికి చేరుకొని కల్లుగీత కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించి అమరవీరుల యాది సభను నిర్వహించారు జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆగస్టు 2 న బొలగాని పుల్లయ్య 36 వ వర్ధంతి నుండి 18న సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర జిల్లాలో అన్ని మండలాలలో జరుపుకొని 18న సంగారెడ్డిలో ముగింపు కార్యక్రమం ఉంటుంది అని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌడ జన హక్కుల పోరాట సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా గౌడ్ సంగారెడ్డి మండల ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్ జిల్లా నాయకులు ఆంజనేయులు గౌడ్ శేఖర్ గౌడ్ సురేష్ గౌడ్ దేవులపల్లి రంగ గౌడ్ లక్ష్మణ్ గౌడ్ యాదగౌడ్ సుదర్శన్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ నవీన్ గౌడ్ రమేష్ గౌడ్ మల్లేశం గౌడ్ నాగన్న గౌడ్ మల్ల గౌడ్ ప్రదీప్ గౌడ్ నిఖిల్ గౌడ్ శంకర్ గౌడ్ చిన్న పోష గౌడ్ పెద్ద పోష గౌడ్ భాష గౌడ్ జగన్ గౌడ్ శేఖర్ గౌడ్ వాసు దేవ్ గౌడ్ పాండు గౌడ్ రమేష్ గౌడ్ అంజాగౌడ్ చిన్న గౌడ్ గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన రాష్ట్ర సర్వేలెన్సు బృందం



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఆగస్టు.02/ అక్షరం న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెనగడప, యూపీ.హెచ్.సి రామవరం, సఫాయి బస్తీ, పాత కొత్తగూడెం మరియు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రాష్ట్ర సర్వేలెన్స్ బృందం సందర్శించారు. ఈ సందర్శనలో వర్షాకాలం సీజన్లో అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తుగ తీసుకుంటున్న చర్యలు , ప్రణాళికలను పరిశీలించారు . ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వ లెన్స్ ప్రోగ్రాంలో(ఐ డి.ఎస్పీ ) భాగంగా ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫామ్ (ఐహెచ్ఐపి) లో నమోదు అవుతున్న వివిధ రకాలైన వ్యాధులను పరిశీలించి,పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో స్టేట్ ఎపిడిమియలజిస్ట్ మోహన్ కురువ , స్టేట్ ముక్కంటేష్, డాక్టర్ రాజీవ్ ఆనంద్ మైక్రోబయాలజిస్ట్ , జిల్లా ఎపిడిమియాలజిస్ట్ ఇమాన్యుఎల్, పెనగడప వైద్యాధికారి డాక్టర్ నేహా మరియు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జిల్లా వైద్యా ఆరోగ్య అధికారి డాక్టర్ భాస్కర్ కలిసి అంటు వ్యాధులు పబలకుండ తీసుకొను జాగ్రతలపై చర్చించారు.

## సీనియర్ జర్నలిస్టు కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ బోర్డ్ చైర్మన్



**జ్యోతి నగర్ ఆగస్టు 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** సీనియర్ జర్నలిస్ట్ ముద్ర గోదావరిఖని ప్రతినిధి సిరిమల్ల మధు,సీనియర్ టిడిపి నాయకులు సిరిమల్ల జయ రాములు కుటుంబ సభ్యులను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ పరామర్శించారు. జర్నలిస్ట్ మధు తండ్రి రిటైర్డ్ కార్మికుడు తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమకారుడు 99 ఏళ్ల సిరిమల్ల భూమయ్య అనారోగ్యం తో జూలై 30న మృతి చెందారు. మధు,జయరాములు తండ్రి మరణించారని తెలుసుకొని జనక్ ప్రసాద్ తో పాటు ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి,పి.ధర్మపురి, సీనియర్ నాయకులు వడ్డేపల్లి దాస్,వంగ లక్ష్మీపతి గౌడ్, కచ్చకాయల సదానందం,పోశం, సీనియర్ జర్నలిస్టు వార్తా స్టాఫ్ రిపోర్టర్ నాయిని మధునయ్య, జర్నలిస్టు మధు కుటుంబం సభ్యు లను,అన్నలు జయరాములు, సత్యనారాయణ,శ్రీనివాస్,పుట్ట సాంబయ్యలను పరామర్శించి వారి తండ్రి మరణానికి సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ 60 ఏళ్ళుగా అన్నం తినకుండా జొన్న గడుక తింటూ ఎలాంటి అనారోగ్యాల గురకకుండా తెలంగాణ సాయుధ పోరాటంలో సింగరేణి కార్మికుడిగా ఎన్నో సేవలందించి కుటుంబంలో అందర్నీ ప్రయోజకులుగా చేసి తీర్చిదిద్దిన సిరిమల్ల భూమయ్య అకాల మరణం తీరని లోటని ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపాన్ని ప్రగడ సానుభూతిని వ్యక్తం చేశారు..